# ముసలమ్మ సినిమా

గంటి రమాదేవి

మూడోవాయి ఇడ్లీ, సాంబారు లాగించేసిన పర్వతవర్ధనరావు గొంతుకలో వెలక్కాయ పడ్డవాడిలా గుడ్లు మిటకరించాడు. వాయి అంటే రెండు పుంజీలు, పుంజీకి నాలుగు శాల్తీలు.

"ఏం బాబూ! ఇంకో బాల్చీ సాంబారు వడ్డించమంటారా?" వంటవాడు అడిగాడు.

"హుష్.. ఆగరా..." అని చెవులు రిక్కించి విని ఒరే! ఇవాళ మనకి భోజన యోగంలేదల్లే వుంది. "తొరగా ఇంకో ప్లేట్ ఇడ్లీ రెండు తిప్పు.." అన్నాడు కంగారుగా.

"ఏంటి బాబూ! కంగారెందుకు? నెమ్మదిగా కూకోండి.."

"కంగారు కాకపోతే ఏమిట్రా! ప్రక్క గదిలో ముసిలావిడ మూలుగు వినపడడంలేదు. కొంపతీసి 'డమ్‌కాడమా' అయిందనుకో— ఆ తతంగం అంతా అయ్యేసరికి రాత్రవుతుంది. ఇక వెధవది— పిండాకూడు రాత్రికిగాని దొరకదు", ఏడుపు ముఖం పెట్టి అన్నాడు పర్వత వర్ధనరావు.

"అయ్యబాబో!... నిజమేనండోయ్... ముసలావిడ మూలుగు కమ్మరి కొలిమిలా బుస్సున వినపడేది... ఇప్పుడంతా చప్పుడు లేకుండా వుంది..." వంటవాడు గాభరాగా అన్నాడు.

పర్వత వర్ధనం ప్లేటులో మిగిలిని పదార్థం తినేసి బ్రేవ్ అని తేన్చి ముసలమ్మ గదివైపు అడుగులో అడుగేస్తూ నడిచాడు.

పర్వతవర్ధనం, ఆ ముసలమ్మ రెండో అల్లుడు.

ఇంతకీ ఆ "ముసలమ్మ" ఎవరంటే— రెవెన్యూ శాఖలో డిప్టీ తాహసీల్దార్‌గా రిటైరైన అహోబలరావు భార్య. కనక మహాలక్ష్మీ తాయారు. అహోబిలం 'దినం పంట' పండించేవాడు ఉద్యోగంలో వుండగా. ఊర్లో కలరావుందని వూరందరికీ కలరా ఇంజక్షన్లు పొడిపించిన అహోబిలం తన సంగతి మర్చిపోయాడు. అదే టైముకు "దినం పంటలు— దానికి కావలసిన సరంజామా" మీద పరిశోధన జరిపించాలనుకున్న ప్రభుత్వం, బలిసిన పందికొక్కులా అహోబిలం కనుపించాడు. "వార్నీ! నిన్ను నిజం పంటలు పండించమంటే నువ్వు లంచం పంటలు పండిస్తావా?" అని కళ్ళెరజేసింది. అప్పటికే అహోబిలం, పైలోకాళ్ళకి పరారీ అయిపోయాడు.

ఇలా నొక్కేసిన డబ్బు చేత పిల్లలు పెట్టించింది కనక మహాలక్ష్మి తాయారు. వడ్డీలకు 'రఖం' తిప్పి అహోబిలం వదిలేసి వెళ్ళినదానికి మూడింతలుచేసింది. మాటఇరవై తులాల బంగారం, మూడు కిలోల వెండి, పాత్ర సామాను, పదెకరాల వరకు మాగాణి మెట్ట పొలాలు, ఇంకా కేషు కనక మహాలక్ష్మి తాయారు అధీనంలో వున్నాయి.

ఇద్దరు కూతుళ్ళకు పెళ్ళిళ్ళు చేసి ఇల్లరికం తెచ్చుకుంది. ఇద్దరు కొడుకులకు పెళ్ళిళ్ళు చేసింది.

పర్వతవర్ధనరావు నెమ్మదిగా ముసలమ్మ గదిలోకి చూసాడు. గుడ్లు తేలేసి గది కప్పువైపు చూస్తున్న ముసలమ్మను చూసి 'జై స్వతంత్ర భారత్‌కీ' అని అప్రయత్నంగానే అరిచేసాడు.

భారీకాయాన్ని కదిలిస్తూ అమితవేగంతో (గంటకో నాలుగు కిలోమీటర్లు) మిగిలిన వాళ్ళ దగ్గరకు పరుగెత్తాడు.

భార్య నాగలక్ష్మి, వదినగారు పేరిందేవి పేలు చూసుకుని ఆనందిస్తున్నారు. పూర్వం అడవుల్లో వేటాడ్డానికి జంతువులుండేవి. వాటిని వేటాడి "వీర, శూర" ఇత్యాది పేర్లు మగాళ్ళు కొట్టేస్తూ వుంటే ఆడంగులంతా బహ్మదేవుడితో మొర పెట్టుకున్నారు.

"బ్రహ్మయ్యా! మగాళ్ళు చంపుకోడానికి జంతువుల్నిచ్చావ్! వేటాడ్డానికి అడవుల్నిచ్చావ్! మరి మాకు కూడా వేటాడ్డానికి ఏర్పాట్లు చెయ్యి స్వామి!" అని.

బహ్మ కొంతసేపాలోచించి.

"ఉవిదలారా! అడవులకు వెళ్ళి 'అవుట్‌డోర్' వేట మీకు తగదు. అంచేత మీకు 'ఇండోర్‌వేట' ఏర్పాటు చేస్తాను" అని ఓ గుప్పెడు పేలు తీసి అందరి తలల్లోను పడేసి ఇకపొండి... ఇవి మీ తలల్లో ఇబ్బడిముబ్బడిగా పెరిగి మీకు 'వేట' లేదనే 'లోటు'ను తీర్చేస్తాయి" అని.

ఈ కథ చెపుదామని పర్వత వర్ధనం అనుకున్నప్పుడల్లా నాగలక్ష్మికళ్ళు గుర్తుకొచ్చి మానేస్తుంటాడు. ఆవిడ కోరగా చూసిందంటే పర్వతవర్ధనం ఎలుకపిల్లగా మారిపోతాడు.

పర్వతవర్ధనాన్ని చూసి పేరిందేవి అడిగింది.

"టిఫినయిందా నాయానా! అప్పుడే కానిచ్చేసావేం? అలా తింటూ వుంటే భోజనం టైము అవుద్దికదా! ఇంచక్కా చెయ్యి కడుక్కోక్కర్లేకుండా భోంచెయ్యచ్చు..."

"అదికాదొదినా... ముసలమ్మగారు... ముసలమ్మగారు... పోయారు..." అన్నాడు. పేరిందేవి ముఖం మతాబాలా వెలిగింది. నాగలక్ష్మి "అహ్వారే! పెళ్ళియంట — సంబరమంట' అని అరిచింది. పేరిందేవి భర్త, కనకమహాలక్ష్మి తాయారమ్మ ఇద్దరు కొడుకులు, కోడళ్ళు, పెళ్ళున వచ్చిపడ్డారు.

"హమ్మయ్య! ఈ నల్లికినరం జిడ్డు ముసల్ది చచ్చింది... పీడాపోయింది" పెద్దకొడుకన్నాడు.

"అబ్బ... ఎంత శుభవార్త! ఇక మనకు ఆస్తి వచ్చినట్టేనా!" చిన్నకొడుకన్నాడు.

"ముసల్ది ఎంత ఏడిపించింది. 'చైనావార్' అప్పుడు వస్తుందనుకున్నాం... చావలేదు. పాకిస్తాన్ వార్లోనూ పోలేదు. ఎంతమంది ప్రైమినిష్టర్లు, ప్రెసిడెంట్లు పోయారు... ఈ జీలుగు బెండు, నల్లేరు తీగ చస్తేనా! చూసి, చూసి ఏళ్ళు గడిచాయి. మంచమెక్కింది గదా అంటే అదీ అయి ఆరేళ్ళయింది... అబ్బ... ఎన్నాళ్ళకు?"

పెద్దల్లుడు 'రిలీఫ్' ఫీలయిపోతూ అన్నాడు. అప్పుడే తలుపు దగ్గర చప్పుడయింది. వత్సలా తంగం... ముసలావిడ నర్సు.... వింతగా చూస్తూ అంది "ఓల్ ఆఫ్ యూ ప్లీసు కం.." (మీరంతా రండి!)

"ఎక్కడికి! వేర్!" పర్వతవర్ధనం అడిగాడు.

"యూ వోల్ కం టు పేషంట్!"

(మీరంతా రోగి దగ్గరకు రండి!)

ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ అందరూ ముసలమ్మ గదివైపు నడిచారు. కూతుళ్ళు, కోడళ్ళు, ఏడుపు మాస్కు తగిలించుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గది గుమ్మం దగ్గరకు రాగానే ఓయమ్మో!" అని కూతుళ్ళా "ఓ అత్తో" అని కోడళ్ళు ఓ పెట్టున అరిచారు.

"హుష్... హుష్... డోన్ట్ క్లైస్... (అరవకండి)... పేషంట్ వాంట్స్‌టు టేల్ సమ్‌థింగ్ (రోగి ఏదో చెప్పాలనుకుంటోంది...)

కనక మహాలక్ష్మి తాయారు మంచం ఎక్కిన తర్వాత ఎవరితోను మాట్లాడం మానేసింది... నర్సు వత్సల తంగంతో తప్ప ఎవరితోను మాట్లాడదు.

ఇంతలో డాక్టరు కూడా వచ్చాడు. స్టెతస్కోపుతో పరీక్ష చేసి పెదవి విరిచాడు. ప్రతీరోజు డాక్టరువచ్చి పరీక్ష చేయడం పెదవి విరవడం వరుసగా చేస్తాడు. డాక్టరు పెదవి విరవడం చూసి కనక మహాలక్ష్మి తాయారు కూతుళ్ళు, అల్లుళ్ళు, కొడుకులూ, కోడళ్ళూ గతుక్కుమన్నారు.

## కథ 'వెనక' కథ

*ఈ 'వెనక' కథలో ఒకటి బొమ్మ. రెండోది బొరుసు.*

*బొమ్మ— నడుస్తూన్న కాలంలో సినిమా ప్రేక్షక వయస్సు తారతమ్యం లేకుండా, ఎలా బంధిస్తున్నదీ అన్నది.*

*బొరుసు— అత్యధికంగా కనుపిస్తున్న అవాస్తవిక ధోరణులు సినిమాల్లో ఎలా కనుపిస్తు న్నాయన్నది.*

*ఈ రెండూ కలిపి 'ముసలమ్మ సినిమా' అయింది.*

డాక్టరు బయటకు వచ్చిన తర్వాత అంతా అడిగారు డాక్టర్ని.

''కొంపతీసి ఇంకా బతికే వుందా?''

''ఇంకా అంటున్నారు... ఇంతకుముందు బతికిలేదా?'' ప్రశ్నించాడు డాక్టరు.

''అది కాదు డాక్టర్! మా పర్వతం పీనుగ, ఒగరుస్తూ వచ్చి పోయిందని చెబితేను..'' పెద్దల్లుడు అన్నాడు.

ఆటంబాంబులా ఓ వార్త పేల్చాడు డాక్టరు.

కనక మహాలక్ష్మి తాయారు శుభ్రంగా వుంది. ఆవిడిప్పుడే ఈ లోకం వదల్దు! దానికి కారణం!

ఆవిడకేదో తీరని కోరిక వుంది!

* * *

డాక్టరు వెళ్ళిన తర్వాత అంతా సమావేశమయ్యారు.


''తీరని కోరికలుంటే ప్రాణం పోదని అంటారు. డాక్టరూ అదే అన్నాడు... ఈ ముసిలావిడ ఆఖరి కోరిక ఏమిటో...'' పర్వత వర్ధన్రావన్నాడు.

''ఏముంటుంది? ఆవిడ డబ్బు మనిషి. ఉన్నడబ్బు వడ్డీలకి తిప్పి ఇంకో నాలుగింతలు చెయ్యాలి చేస్తావా?'' సవాలు చేశాడు పెద్దల్లుడు.

''ఇదంతా ఎందుకు? ఆవిడ్నే అడిగితే పోలా?'' చిన్న కోడలు అంది.

''అవునవును... ఆవిడకి ఉల్లిపాయ పకోడీలు తినాలనుంటే ఒక మణుగు చేసి పెడితే!'' పర్వతవర్ధనం మాట విని నాగరత్నం కళ్ళెర్రచేసి అంది.

''ఛీ... ఎప్పుడూ తిండి రంధే'' అని తిట్టింది



''బాగుందమ్మా! మీ ఆలుమగల లడాయి. ఆ ముసల్దావి డబ్బుల్రాక మేమేడుస్తూ వుంటే'' అని పేరిందేవి చెల్లెలు నెత్తిన ఓ మొట్టు మొట్టింది.

''ఓ ఐడియా!... ముసిలావిడ మనతో మాట్లాడదు. నర్సుతోనే మాట్లాడుతుంది.... నర్సు ద్వారా అడిగిస్తే...'' పెద్దల్లుడన్నాడు.

''ద్వండీఫోర్ కారెడ్ బంగారంలాంటి అయిడియా'' అన్నాడు పెద్దకొడుకు.

అందరూ జమిలిగా ముసలావిడ గదికొస్తుంటే నర్సు ''వాట్... వాటీస్ దిస్'' అని కంగారుపడింది.

నర్సుతో విషయం చెప్పాడు పెద్దల్లుడు. కొన్ని క్షణాలాలోచించిన తర్వాత నర్సు కనక మహాలక్ష్మి తాయారు చెవి దగ్గర నోరుపెట్టి అంది.

''స్... స్... సు... స్...''

కనక మహాలక్ష్మి కళ్ళు తిప్పి కోడళ్ళను, కూతుళ్ళని, కొడుకుల్నీ, అల్లుళ్ళనూ చూసింది.

''స్... స్ (మీ ఆఖరి కోరిక ఏమిటి? పెదవి విప్పింది ముసలావిడ. ఆత్రంగా చూస్తున్నారు అందరూ, ఏమి చెబుతుందోనని)

''స్... స్ప్.... స్ప్... సి తుస్సు... బుస్...'' నర్సు షాక్ తిన్నదానిలా కొన్నిక్షణాలు బొమ్మలా నిలబడిపోయింది.

''తంగం... తంగం... ఆర్ యూ ఆల్ రైట్...'' అని ఆమె చెవిదగ్గర నోరుపెట్టి అరిచాడు పెద్దల్లుడు.

నర్సు మొహం దగ్గర మొహం పెట్టడం చూసి పెద్ద కూతురు పేరిందేవి, పెద్దల్లుడి వీపుమీద ''దభీ''మని ఓ మణుగు గుద్దు ఇచ్చింది. ''హబ్బా'' అని కింద పడ్డాడు పెద్దల్లుడు.

''ఓలాఫ్ యూ లిసన్ కేర్ఫుల్లీ! (అంతా జాగ్రత్తగా వినండి!)

''దిస్ ఆంటీ (ముసలావిడ్ని చూపిస్తూ) వాంట్స్ టు

ఓేక్ ఏ సినిమా! (ఈవిడ సినిమా తీయాలనుకుంటోంది!) ఇదా ముసలావిడ చివరికోరిక! సినిమా తీస్తుందా? సినిమా చూస్తుందా?

కొన్నిక్షణాలు 'షాక్'తో బొమ్మలా అయిపోయారు అందరూ.

"సరిగ్గా కనుక్కో! తంగం. ఈవిడ సినిమా తీస్తుందా? సినిమా చూస్తుందా!" పెద్దల్లుడు నర్సు చెవి దగ్గరగా నోరుపెట్టబోయి, పేరిందేవి పెనుగుద్దు గుర్తుకొచ్చి వెనక్కు తగ్గాడు.

నర్సుతంగం— ప్స...స... స... 'సుస్తూ"

ముసలావిడ "గుస్... గుస.. వుస్ వుస్సో... హుస్సో!... నర్సు తంగం— స... స...

ముసలావిడ "ఉష్... ఉష్..."

అందరికేసి చూసి చెప్పింది నర్సు తంగం.

"సినిమా చూడ్డం కాదు... సి మా తీస్తుందట"

* * *

"సినిమా తియ్యడమంటే మాటలా! లక్షల్లో వుంటుం ది" వ్యంగ్యంగా అన్నాడు పెద్దల్లుడు.

"ప్... ప్స ప్స ప్స..."

"షి వాంట్ టు టేక్ విత్ హర్ మనీ..." (ఆవిడ తన డబ్బుతోనే తీస్తుందట) అంది నర్సు తంగం.

"గోవిందా.." అని అరచి దబ్బున నేలకొరిగాడు పర్వత వర్ధనం.

"అంతా కృష్ణార్పణం..." పెద్దల్లుడు. అంతవరకు మౌనంగా వున్న చిన్నకోడలు ఆతృతగా అడిగింది.

"అంటే కృష్ణని పెట్టి తీస్తారా?"

"ఉష్... అరవకు... ఇంతకీ ఈ ముసిలావిడ ఏ వైపు సినిమా తీస్తుందో... తంగం తల్లీ... అది నీ పిస్‌పిస్ లాంగ్వేజిలో కనుక్కుని నీ మళయాళం ఇంగ్లీషులో చెప్పుతాయీ.!"

తంగం ప్స్‌ప్స భాష ఓ అరగంట మాట్లాడింది. తర్వాత తన మళయాళింగ్లీషులో చెప్పింది. దాని సారాంశం ఇది.

ముసిలావిడ మనస్సులో మూడు కథలున్నాయి. ఒకటి పౌరాణికం, సాంఘికం ఇంకోటి మరోకటి జానపదం.

ఆవిడ కథలు విన్న నలుగురు మగాళ్ళకు వాళ్ళ భార్యలకు మతిపోయింది. పులిమీద పుట్రలా ఈ సినిమా ఏమిటో దేముడో! దానికితోడు కథ కూడా ఈవిడేనా! కొంపతీసి డైరెక్షన్, ఏక్షను కూడా వెయ్యదుగందా!

తమ వాటా పట్టుకుపోదామనుకున్న వాళ్ళు ఎనిమిదిమంది తలపట్టుకుని కూర్చున్నారు. వాళ్ళకు తెలుగు గంగ వెర్రులెత్తిపోయింది.

అందరూ బుర్రగోక్కుంటూ వుంటే చిన్నల్లుడు అరిచాడు.

"గొప్ప అయిడియా!"

బుర్రలు గోక్కోడం ఆపకుండానే అందరూ అరిచారు.

"అఘోరించు.."

"మెయిన్‌రోడ్డులో సి.ఆర్. ఈశ్వర్ వున్నాడు ఆయన సి.ఇ"

"చార్టర్డ్ ఎకౌంటెంటా...?"

"సి.ఏ కాదు సి.ఇ సినీ ఎక్స్‌పర్ట్ సి.ఆర్.ఈశ్వర్! ఆయన ఇదివరకు ఇలాటి కలగాపులగం సినిమాలు తీసి ఆరిపోయిన ఆఖండుడు. ఆయనే మన ఆశాజ్యోతి.

"సరే! వెళ్ళి ఆ ఈశ్వర్‌ను పట్టుకురా!" అని అందరూ అన్నారు..." ఆయనొచ్చి మన సమస్య తీర్చేవరకూ మా బుర్రలింతే!" అన్నారు గోక్కోడం ఆపకుండా.

అరగంటలో సి.ఆర్.ఈశ్వర్‌ని పట్టుకొచ్చాడు చిన్నల్లుడు.

సన్నగా రివట్లా వున్నాడు. తాటిచెట్టు తలదగ్గరున్న కల్లు పిడతలా తల, దూటముక్కల్లా కాళ్ళు, ఈనెపుల్లలా చేతులూ.

"ఇండీడ్!... నేనే ఆ సి.ఆర్.ఈశ్వర్‌ని! ఏడీ నిర్మాత? ఏడీ నా దేముడు?" అరుచుకుంటూ వచ్చిన సి.ఆర్.ఈశ్వర్ని శాంతపరిచి కూచోబెట్టి చెప్పారు.

"అయ్యా! శనీశ్వర్‌గారూ! మీ నిర్మాత మొగాడు కాదు. ఓ స్త్రీ మూర్తి. ఆ మూల మూలుగుతూ మంచం మీదుండే ఆవిడే!" కస్సుమన్నాడు ఈశ్వర్.

"ఏంటీ శనీశ్వరా! తప్పు దిద్దుకోండి! నా పేరు సి.ఆర్.ఈశ్వర్! "సినీ రీల్సు ఈశ్వర్" పూర్తి పేరు..."

"తప్పయింది... బుర్రలు గోక్కుని కొంచెం మతోయింది. మీరు సినిమా తీస్తారా?" సి.ఆర్.ఈశ్వర్ కొంచెం నవ్వి అన్నాడు.



కిటికీ

"గోడలోంచి చూడగల పరికరాన్ని కనుగొన్నది ఎవరో తెలుసా?" అడిగాడు రేవంత్.

"తెలియదుగానీ... అసలా పరికరం పేరేమిటి?" ఆసక్తిగా అడిగాడు ప్రశాంత్.

"కిటికీ—" బదులిచ్చాడు రేవంత్.

—జోకర్ (హైదరాబాద్)

"నా మెదడుతో ఆలోచించిగాని చెప్పలేను"

"ఏమిటీ! నీ అటికి పిడత తలలో మెదడోటి వుందా?" అంది పేరిందేవి. పెడసరంగా మాట్లాడడం ఆవిడ హాబీ...

"ఇలా అయితే నే తీయను ఫో!" అని లేవబోయాడు సి.ఆర్.ఈశ్వర్.

"సినీ రీల్సుగారూ! మా ఆవిడ నోరు జారింది. మా మతిలేని ముసలావిడ చెప్పే కథను మీరే సినిమా తియ్యగ్రలు..." సి.ఆర్.ఈశ్వర్ ప్రసన్నంగా ఫేసు మార్చుకుని అన్నాడు.

"ఓ.యస్... ఇండీడ్.... ముందు పేరు పెట్టాలి..."

నామకరణం? ఎవరికీ?" మెల్లిగా అంది చిన్నకోడలు.

"సినిమాకి పేరు! నామకరణం లాటి అరవం మళయాళం మిక్చర్ పిక్చర్ డైలాగులు చెపితే..." బుస్సున లేచాడు సి.ఆర్.ఈశ్వర్!


"కోప్పడకండి! అసలు మా డాక్టరే మంచి వాడయితే మీ వరకు రావడం ఎందుకూ? ఆయన వైద్యం చేసి ముసలావిడ్ని 'హరీ' అనిపించలేకపోయాడు. అక్కడికీ చెప్పాం. "వైద్యో నారాయణో హరీ" అని వైద్యుడనే వాడు కావాల్సినపుడు "హరీ" మనిపించాలని ఉహు... సరే... మీ కథలు అవ్వీ మా అత్తగార్కి విన్పించండి... ఆవిడ దగ్గర మూడు సినీ కథలున్నాయట... పెద్దల్లుడు ప్రాధేయపడ్తూ చెప్పాడు.

సి.ఆర్.ఈశ్వర్ చిద్విలాసంగా నవ్వుతూ అన్నాడు "ఏదీ నిర్మాత?"

ఈశ్వరుకు కనక మహాలక్ష్మి తాయారు గది చూపించారు.

"ఎస్.ఇండీడ్... ఈవిడ నిర్మాతలాగే వుంది. బికారిలా ఓ చిన్న సవరణ.... సినిమా తీసినాక అంతా ఇలా తయారవుతారు! ఈవిడ ఇప్పుడే ఇలా వుండడం నిజంగా ఇండీడ్ మన అదృష్టం..." అన్నాడు సి.ఆర్.ఈశ్వర్... ఆవిడ దగ్గరగా కూచుని మొదలెట్టాడు.

"చూడండి నిర్మాతగారూ! సినిమా పేరు పెట్టడంలోనే తొంభైశాతం పనైపోతుంది. ఇప్పుడు మన





### శిక్ష

ఒక రచయిత్రిని పట్టుకొచ్చి యముడి ముందు నిలబెట్టారు భటులు.

"ఈవిడను ఎలా శిక్షించాలి? నూనెలో వేయించాలా... నిప్పుల్లో నడిపించమంటారా?" అడిగారు కర్కశంగా.

"అలాంటి శిక్షలేవీ పనిచెయ్యవు. ఈమెని తీసుకెళ్ళి తెల్ల కాగితాల కట్టల ముందు కూర్చోబెట్టండి. కానీ 'పెన్' మాత్రం ఇవ్వొద్దు!!" బాగా ఆలోచించి చెప్పాడు యముడు.

—జి.నాగరత్న
(మలక్‌పేట కాలనీ)

సినిమాకో మంచిపేరు కావాలి... నేనీ విషయంలో పరిశోధించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాను... ఇండీడ్. రాముడు అని చివరున్న సినిమాలు ఎన్నో గొప్పగాపోయాయి. దొంగ, అగ్గి, టాక్సీ, రిక్షా ఇలా ఎన్నో అదే వూపులోనే కొన్ని పేర్లు నమోదు చేయించాను. ఉదాహరణకు జబ్బురాముడు, బొచ్చురాముడు, చుట్టపీకి రాముడు, కొక్కిరాయి రాముడు, రాముడు సినిమాలన్నీ గొప్పగా పోవడానికి కారణం ఏంటీ పేర్లే... దొంగ... రిక్షా ఇంకా డబ్బారాముడు, బొంగరరాముడు, పొడుంపట్టు రాముడు... అలాగే ఈ మధ్యలో వచ్చిన సినిమాల్లో ప్రతి ముందున్న సినిమాలు సంచలనం కల్గించాయి...

"మన సినిమాల్లో ప్రతి వచ్చేటట్లు పెడదాం..." చిన్న అల్లుడు సంబరంగా అన్నాడు.

"ఆ అవును.. "ప్రతివాది" అని పడితే చిన్నకోడలు అంది గొప్ప విషయం కనిపెట్టిన దాన్లా ఆనందపడిపోతూ..."

"ఇండీడ్... ఇవికాక... "మేకలు కాసిన మేనక" "క్రపాము... తాచుక్ర" "రచ్చబండమీద రంభ ఆడింది"... "రావణుడే కంసుడైతే" "కలియుగ హిడింబి" "మెరకవీధి బృహన్నల అన్న విలక్షణమైన పేర్లు ఎన్నోవున్నాయి" సి.ఆర్.రావు చెబుతూంటే కనక మహాలక్ష్మి తాయరు విసుగ్గా—

"ప్స... ప్స.. గుస్... సిస్... సిగ్..." అంది నర్సు తంగం ట్రాన్సిలేట్ చేసి చెప్పింది.

"షి వాండ్స్ డు డెల్ ది ణేవ్ు (ఆమే ఫేరు చెపుతారట)

ఆ తర్వాత అరగంట వరకు సి.ఆర్.రావు ట్రాన్స్‌లోలా వుండిపోయాడు కనక మహాలక్ష్మి తాయరు చెప్పిన సినిమా కథలు విని.

మొదటిది:

పేరు "పగిలిన నావలో తరగని జీవన యాత్ర" ఓ వూర్లో సత్యం అని పంచెకట్టు హీరో వుంటాడు. అదేవూర్లో రాధ అని ఓ మోతుబరి కూతురుంటుంది. ఇద్దరూ బాగా అందంగా వుంటారు. ఓ రోజు ఓ బలిసిన గాడిద రాధ పేడరంగు చీర చూసి ఊక అనుకుని వెంటబడుతుంది. సత్యం దానితో యుద్ధం చేసి రాధ హృదయం దోచుకుంటాడు. రాధకు అనసూయ అని పెళ్ళికాని అక్కవుంది. ఆవిడ సత్యంను చూసి ప్రేమిస్తుంది. సత్యానికి సవతి తల్లి. ఆవిడకు రామం అని కొడుకు. వాడికాలు లేదు, చిన్నప్పటినుంచి ఇక అనసూయకు కాన్సరు. రామం, రాధను ప్రేమిస్తాడు. సవతితల్లికి మాట ఇస్తాడు సత్యం రాధతో తమ్ముడి పెళ్ళి జరిపిస్తానని. రాధ మేనమామ విలన్. సత్యాన్ని ఓ కేసులో ఇరికిస్తాడు. రాధ కోర్టులో వాదించి సత్యాన్ని విడిపిస్తుంది. ఇద్దరూ త్యాగాలు చేస్తారు. రామం రాధను, సత్యం అనసూయను పెళ్ళి చేసుకుంటారు. కథ విన్న సి.ఆర్. ఈశ్వర్ అన్నాడు మరి డైలాగ్స్ ఎవరు రాస్తారు?

"గుస్... గుస్... కిసుక్కు... కిసుక్కు..." కనక మహాలక్ష్మి తాయారు ఓ పదినిమిషాలు తన భాషలో మాట్లాడింది. నర్సు తంగం ట్రాన్‌లేట్ చేసి చెప్పింది.

"రాధా! నన్నపార్థం చేసుకున్నావు..."

"సత్యం! లేదు.... నువ్వే నన్ను క్షమించాలి"

"కాలు వుంటే మనిషి నడక తెలుస్తుంది. నడత తెలియదు..."

"స్వచ్ఛమైన ప్రేమ బలికోరుతుంది. ఆ బలి పశువు ప్రేమే!"

ఈ డైలాగులు తప్పకుండా వుండాలిట.

"తేగాలుండాలి పిక్చరంతా!" ముసిలావిడ నోరు తెరచి మాట్లాడింది చుట్టూ కొడుకులు కోడళ్ళు లేరని నిర్ధారించుకున్న తర్వాత—

సినీరీల్సు ఈశ్వర్ అంతా విన్న తర్వాత అడిగాడు.

"మరి ఎవర్ని పెట్టాలనుకుంటున్నారు!"

"ఇంకెవరు?, నాగేశ్వరరావు, సావిత్రి, అంజలి, కాంతారావు ఇంకా రేలంగి... సూరేకాంతం కన్నాంబ, రంగారావు..." తల బాదుకున్నాడు సినీరీల్సు ఈశ్వర్.

"అమ్మా! వీళ్ళలో కొంతమంది లేరు. ఉన్నా ఇలాంటి పిక్చర్లు ఇప్పుడెవరూ తీయడంలేదు..." అన్నాడు. ముసిలావిడ ఇంకో కథ చెప్పింది.

అది జానపదం. పేరు బండికోట రహస్యం. విజయవర్థన రాజు బండికోటను పాలిస్తూ వుంటాడు. ఆయన బావమర్ది దుష్టబుద్ధి. ఆయన కూతురు మందారవల్లి. రాజ్యాన్ని రాజు కుమార్తెను పెళ్ళాడానికి కుట్రపన్నుతున్న దుష్టబుద్ధి ఆట రాజశేఖర్ అనే పల్లె యువకుడు ఎదుర్కొంటారు. దుష్టబుద్ధి రహస్యంగా పూజలు చేసి మాంత్రికుడవుతాడు. మంత్రతంత్రాలతో భీభత్సం సృష్టిస్తాడు. రాజశేఖర్ దేవీ వుపాసనచేసి శక్తులు సంపాదిస్తాడు. ఇలా నడిచి నడిచి చివరకు రాజశేఖర్ దుష్టబుద్ధిని హతం చేస్తాడు. ఈ సినిమాలో తప్పకుండా వుండాల్సిన డైలాగులు కనక మహాలక్ష్మి తాయారే చెప్పేసింది.

"దుర్మార్గుడా! ఆగు!... ఇవాళిటితో నీ పని సరి..."

"ఈ కత్తితో నిన్ను యమపురికి పంపుతా!"

...నా చేతిలో వున్నాయి.."

అంతావిని సినీరీల్సు అడిగాడు.

"మరి దీంట్లో కూడా కన్నాంబ... రంగారావు..."

"కాదు... దీంట్లో గుమ్మడి... కృష్ణకుమారి... రాజనాల.. ఎన్టీఆర్..."

సినీరీల్సుకు విషయం అర్థమైపోయింది.


"అమ్మా! నిర్మాతగారూ! మీరు సినిమాలు చూసి ఓ ఇరవైఏళ్ళు దాటిందనుకుంటా. ఇప్పుడంతా మారిపోయింది. ఇప్పుడు చిరంజీవి, కృష్ణ, శోభన్, బాలకృష్ణ, నాగార్జున, వెంకట్... ఇలా ఎంతోమంది వచ్చేసారు..."

ముసిలావిడ పదినిమిషాలాలోచించి అంది.

"అయితే వీళ్ళతోనే తీద్దాం..." సినీరీల్సు ఈశ్వర్ మూడోకథ చెప్పమని అడగలేదు..

"అలాగేనమ్మా! మంచి రోజు చూసి పని ప్రారంభిద్దాం.." అన్నాడు.

ఆ రోజునుంచి మొదలయింది— పెద్దకొడుకు, పెద్దల్లుడు, చిన్నకోడలు, చిన్నల్లుడు కూతుళ్ళు ఇద్దరు మనస్సులో బెంగ. తిండి తినడం మానేశారు. ముసిలావిడ కొంచెం ఎంగిలిపడింది. కూతుళ్ళూ, కోడళ్ళూ నీరసించిపోయారు. ముసలావిడ పగలు భోజనం శుభ్రంగా చేస్తోంది. మంచం దిగి గదిలో నడుస్తుంది. వాళ్లు జబ్బుపడ్డారు.



ముసిలావిడ బలం పుంజుకుని వాళ్ళకు సేవలు చేయడానికొచ్చింది.

కథ ఇలా తారుమారవగానే— కూతుళ్ళు, కొడుకులు, అల్లుళ్ళు, కోడళ్ళూ బుర్రలు పగిలేట్టు ఆలోచించా రు.

పర్వతవర్ధనా్రవుకు అద్భుతమైన ఆలోచన వచ్చింది! అందరికీ చెప్పాడు. ఎగిరి గంతేసారు అందరూ!

అంత అఖండమైన ఆలోచన ఎలా వచ్చిందా అని ఆశ్చర్యపోయారు.

సినీరీల్సు ఈశ్వర్ కథ గురించి మాట్లాడానికి వచ్చినపుడు ఆపారు...

"చూడు! రీల్సూ మా ప్రాణాలతో ఎందుకయ్యా ఆడుకుంటావ్!" అన్నారు. సినీరీల్సు ఆశ్చర్యంగా చూసి అడిగాడు.

"ఏమిటి మీరంటున్నది?"

"అదే బాబూ! ముసిలావిడ సినిమా సంగతి... ఆవిడ పిసినారి. సినిమా తీస్తే ఏమిస్తుంది. ఓ గుమ్మడి పండు, తవ్వెడు బియ్యం ఓ రూపాయి పావలా మూడు అరటిపళ్ళు... మేము వెయ్యిరూపాయలు ఇస్తాం. మేం చెప్పినట్టు చేస్తే!"

సినీరీల్సు ఈశ్వర్‌కు అనుమానంగానే వుంది. ముసిలావిడ ఇంతవరకు ఓ రూపాయి ఇవ్వలేదు.

"సరే! చెప్పండి! నేనేం చెయ్యాలో!"

"ఏం లేదు! నువ్వు సినిమా తీసేసావని చెప్పు..."

"ఇంత తొందరగానా?"

"మరేం భయంలేదు. ఓ వారం తర్వాతొచ్చి చెప్పు... ముసలి ముండకు ఏం తెలీదులే!"

"అలాగే! మరి నా ఫీజు మర్చిపోద్దు... మరి సినిమా చూపించమంటే"

"ఆ ఏర్పాటు మేం చూసుకుంటాం... వారం తర్వాత సినిమా రెడీ అయిందని చెప్పు"

"అలాగే" అని సినీరీల్సు ఈశ్వర్ వెళ్ళిపోయాడు. వారం తర్వాత సినిమా 'రెడీ' అయిందని చెప్పాడు కనక మహాలక్ష్మి తాయారుతో. ఆవిడ ఆనందంతో ఓ అడుగు ఎగిరిపడి అంది.

"ఎప్పుడు చూపిస్తావ్?" సగం చిక్కిన పర్వత వర్ధనం బయటకు వచ్చి అన్నాడు.

"ప్రివ్యూ... మనింట్లోనే..." ముసిలావిడ పర్వత వర్ధనం వైపు అనుమానంగా చూస్తూ అంది.

"నువ్వెవరు?"

"మీ రెండో అల్లుడ్ని. సినిమా తీయడంలో అలిసిపోయి బన్ను రొట్టెలాంటి నేను అరిసెముక్కలా అయ్యాను" అన్నాడు నీరసంగా.

పదిరోజుల తర్వాత కనక మహాలక్ష్మి తాయారు తను తీసానుకుంటున్న సినిమా చూడడానికి తయారైంది.

పర్వతవర్ధనం 16 ఎం.ఎం ప్రొజక్టర్ పట్టుకొచ్చాడు. సౌండు సిస్టమ్ అన్నీ అరేంజ్ చేశాడు. సినిమా మొదలైంది. పొలం గట్ల మీద హీరో హీరోయిన్ల డ్యాన్సు.

"ఢెక్కుం... ఢెక్కుం... డిక్కుం... డిక్కుం..:" ఓ అయిదు నిమిషాలు. తర్వాత ఫైటు. పదహారో అంతస్థులో హీరోయిన్ కింద పడ్డానికి సిద్ధంగా!

హీరో కింద నుంచి చూస్తాడు. హీరోయిన్ కింద పడ్తుంది. హీరో గాలిలో లేచి పదిహేనో అంతస్థులో ఆమెను పట్టుకుంటాడు. సినిమా చూస్తున్న కనక మహాలక్ష్మి తాయారు భారంగా వూపిరి తీసుకోడం మొదలెట్టింది. సీన్లు, డైలాగులు ఒకటి తర్వాత ఒకటి కదిలిపోతున్నాయి. కనక మహాలక్ష్మి తాయారు నరాలు తెగిపోతున్నట్లు బాధపడిపోతూంది.

ఆమె ఏదో చెప్పరాని వేదనలో వున్నట్లు అనిపించింది. ఆఖరి సీను... హీరో రైలులో వెడుతూ వుంటాడు. వందమైళ్ళ వేగంతో వెడుతూ వుంటుంది డీసల్ ఇంజన్ రైలు.

హీరోయిన్ రైలు కింద పడదామని వెడుతూ వుంటుంది.

ఓ వైపు రైలు, ఇంకో వైపు హీరోయిన్.

రైలు వందమైళ్ళ వేగంతో... హీరోయిన్ ఎదురుగా పరుగెత్తుతూ... ఇలా నాలుగయిదు సార్లు అయిన తర్వాత హీరో చూస్తాడు (ఎలా కనుపించిందో అది తీసిన వాడికే తెలియాలి) రైలులోనుంచి చెంగున దూకి రైలుకన్నా వేగంగా పరుగెడ్తాడు. రైలు హీరోయిన్‌కి ఓ అడుగు దూరంలో వుంటుంది. హీరో చెయ్యి అడ్డం పెట్టి రైలును ఆపేస్తాడు. హీరోకి చెమటపడుతుంది. ఓ అంగుళం దూరం వచ్చి రైలు 'కచు'మని శబ్దం చేస్తూ ఆగిపోతుంద.

రైలు దిగిన గార్డు కండక్టరూ, హీరోను అభినందిస్తారు.

హీరోయిన్ హీరోకు పట్టిన చెమటను తన చీర కొంగుతో తుడుస్తుంది. సినిమా అయిపోతుందనగా కనక మహాలక్ష్మి తాయారు కెవ్వున అరిచిపడిపోయింది.

పర్వత వర్ధనం ఆమె దగ్గరగా వచ్చి ముక్కు దగ్గర చెయ్యిపెట్టి చూసి ఎగిరి గంతేసి చెప్పాడు.

"ప్లాన్ సక్సెస్... ఈవిడ హరీ..." నమ్మకం కుదరక అందరూ వచ్చి చూశారు. కనక మహాలక్ష్మి తాయారు ఆఖరి శ్వాసవిడిచింది.


ఆవిడ సినిమా చూసి ఇరవై ఏళ్ళుదాటింది.

ఈ మధ్యన వచ్చిన సినిమాలు చూడకపోవడంవల్ల ఆవిడ ఆరోగ్యం చెక్కుచెదరలేదన్న విషయం కనిపెట్టి దానికి విరుగుడుగా మనకి సంవత్సరంలో వచ్చే నూటడెభై సినిమాల్లో 'సూపర్ సినిమా' ఏరి చూపించాలని అద్భుతమైన ఆలోచన చేసిన పర్వతవర్ధనరావును అందరూ మెచ్చుకున్నారు.

ఆ రోజునుంచి కనక మహాలక్ష్మి తాయారు కొడుకులూ, కోడళ్ళూ, అల్లుళ్ళూ, కూతుళ్లూ, ఆ సూపర్ సినిమాలో హీరో ఫాన్లు అయిపోయారు. ఇంటినిండా ఆ హీరో ఫోటోలే!

ఇంతకీ ఆ హీరో ఎవరో తెలుసా?

*



## వద్దు

"ఏం అయ్యా... 'ప్రయోజన విద్య' నేర్చుకుంటానంటే వద్దంటావేమిట్రా?" ఆశ్చర్యంగా అడిగాడు మాస్టారు.

"పెద్ద తలకాయ నొప్పి మాస్టారు!!"

"ఎందుకు?!"

"ఇంతకు ముందులా... ప్రోగ్రెస్ రిపోర్ట్‌పైన సున్నాలొచ్చినా... చూడకుండా వేలిముద్ర వేయడానికి వీలుండదుగా!!" దిగులుగా చెప్పాడు కిష్టయ్య.

జి.నాగరత్న
(మలక్‌పేట కాలనీ)

బ్రష్

మైనం పాట

